మా ఓటు మీకే బిడ్డా.. ఇంతదూరం ఎందుకొచ్చావ్

ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు హారతులతో స్వాగతం

- కడుపు నిండా తిండి పెడుతున్న కేసీఆర్‌కే ఓటేస్తాం..
- మహిళల మద్దతు బీఆర్ఎస్‌కే
- ఉత్సాహంగా ప్రచారం

విజయం మనదే..! నందినగర్‌లో కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి. మాజీ కార్పొరేటర్ భారతీనాయక్‌తో కలిసి ఎన్నికల ప్రచారంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం

బంజారాహిల్స్/ఖైరతాబాద్/హిమాయత్‌నగర్,నవంబర్ 6: బిడ్డా ఇంతదూరం ఎందుకు వచ్చావు.. మాలాంటి వారికి కడుపునిండా అన్నం పెడుతున్న కేసీఆర్ పార్టీకే ఓటేస్తాం.. అంటూ ఓ వృద్ధురాలి అభిమానం. అన్నా మహిళలందరం మీకే ఓటేస్తామంటూ ఓ మహిళ భరోసా.. రాజకీయాలతో సంబంధం లేకున్నా గులాబీ జెండాలు చూడగానే ఇంట్లోంచి బయటకు వచ్చి కారు గుర్తుకే మా ఓటు అంటూ ఉత్సాహంగా నినాదాలు చేస్తున్న యువతీయువకులు. సోమవారం వెంకటేశ్వర కాలనీ డివిజన్ పరిధిలోని నందినగర్, నూర్‌నగర్,ఇబ్రహీంనగర్ తదితర ప్రాంతాల్లో ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే దానం నాగేందర్ ఇంటింటా ప్రచారం సందర్భంగా కనిపించిన దృశ్యాలు ఇవి. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే దానం నాగేందర్ వెంకటేశ్వరకాలనీ డివిజన్ పరిధిలో ముమ్మరంగా పాదయాత్ర నిర్వహించారు. ఓటర్లను పలకరిస్తూ మరోసారి బీఆర్ఎస్‌కు ఓటేయాలని కోరారు. గత పదేళ్లలో తెలంగాణలో పేదలకు అండగా నిలుస్తున్న సీఎం కేసీఆర్ నాయకత్వంలో హ్యాట్రిక్ ఖాయమన్నారు. దానం నాగేందర్ తమ ఇంటికి రావడంతో పలువురు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరకాలనీ కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి, మాజీ కార్పొరేటర్ భారతీనాయక్, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రాములు చౌహాన్, నాయకులు రాందాస్, వెంకటస్వామి, ఆంథోనీ, జావెద్ పాల్గొన్నారు.

అభివృద్ధి చూసి ఓటు వేయండి

బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి ఈ నెల 30న జరిగే పోలింగ్‌లో కారు గుర్తుకు ఓటు వేసి ఖైరతాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దానం నాగేందర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ హిమాయత్‌నగర్ డివిజన్ ఉపాధ్యక్షులు కృష్ణ యాదవ్,శ్రీనాథ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దత్తానగర్, నారాయణగూడలో ఇంటింటికీ వెళ్లి సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు,అభివృద్ధిపై ప్రజలకు వివరించారు.

బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 14లోని నందినగర్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్‌కు మద్దతుగా ఇంటింటా ప్రచారం చేస్తున్న మాజీ కార్పొరేటర్ భారతీనాయక్

బీఆర్ఎస్ పార్టీకి సంపూర్ణ మద్దతు

– తెలంగాణ ముదిరాజ్ మహాసభ యువజన విభాగం

అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలంగాణ ముదిరాజ్ మహాసభ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లుడు జగన్ ముదిరాజ్, రాష్ట్ర సమన్వయ కర్త బి. శ్రీనివాస్ ముదిరాజ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కుల వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారికి భరోసా కల్పించి, ఆర్థికంగా సీఎం కేసీఆర్ ఆదుకుంటున్నారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో సంపద పెంచి.. పేదలకు పంచుతున్నదని, గతం కంటే మత్స్య సంపద రెట్టింపు స్థాయిలో పెరిగిందని పేర్కొన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసే అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించేందుకు ముదిరాజ్ యవజనులు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.

బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 14లోని నూర్‌నగర్ బస్తీలో ఎన్నికల ప్రచారంలో భాగంగా కారు స్టీరింగ్ తీరులో అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే దానం నాగేందర్

ఇబ్రహీంనగర్‌లో ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు హారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు



దత్తానగర్‌లో సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



నందినగర్‌లో పింఛన్లు ఇస్తున్న దేవుడికే ఓటేస్తామంటూ భరోసా ఇస్తున్న వృద్ధురాలు

నారాయణగూడలో ప్రచారం చేస్తున్న కృష్ణయాదవ్, పార్టీ నాయకులు

బొట్టు పెట్టి ఇంటింటికీ ప్రచారం

ఖైరతాబాద్ : బీఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలంటూ హైదరాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కె. ప్రసన్న రామ్మూర్తి సోమవారం సోమాజిగూడ డివిజన్‌లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు బొట్టు పెట్టి సంక్షేమ ప్రభుత్వమైన బీఆర్ఎస్‌కు ఓటు వేయాలంటూ మ్యానిఫెస్టోలను అందజేశారు.

సంక్షేమానికి కేరాఫ్ బీఆర్ఎస్

సమావేశంలో ఎమ్మెల్యే దానం నాగేందర్

జై తెలంగాణ, జై కేసీఆర్ అంటూ నినాదాలు చేస్తున్న ఎమ్మెల్యే దానం, బీఆర్ఎస్ శ్రేణులు

ఖైరతాబాద్, నవంబర్ 6 : రాష్ట్రంలో సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్‌గా బీఆర్ఎస్ ప్రభుత్వం నిలిచిందని ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. ఖైరతాబాద్ డివిజన్ బూత్ స్థాయి ముఖ్యకార్యకర్తల సమావేశం సోమాజిగూడలోని జయాగార్డెన్స్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఖైరతాబాద్ డివిజన్‌లోని మహాభారత్‌నగర్‌కు చెందిన బీజేపీ నాయకుడు ఫకీరయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ నుంచి విజయలక్ష్మితో పాటు వివిధ బస్తీలకు చెందిన సుమారు వంద మందికి పైగా యువకులు దానం నాగేందర్, ఖైరతాబాద్ ఎన్నికల ఇన్‌చార్జి, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్‌ల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలతో ప్రతిపక్షాలకు మింగుడు పడడం లేదన్నారు. రూ.2వేలు ఉన్న ఆసరా పింఛన్లు ఎన్నికల తర్వాత రూ.3వేలకు పెంచనున్నారని, రాబోవు రోజుల్లో రూ.5వేలు చేస్తారన్నారు. కాంగ్రెస్, బీజేపీల నాయకులు తమ బస్తీలకు వస్తే సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించండని, వారి మాయమాటలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని, ఈ అభివృద్ధిని కొనసాగించాలంటే బీఆర్ఎస్‌కు అధిక ఓట్లు వేసి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో హైదరాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ కె. ప్రసన్న, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు అరుణ్ కుమార్, మహేశ్ యాదవ్, మహేందర్ బాబు, లక్ష్మణ్ యాదవ్, ప్రవీణ్ కుమార్, తాండ్ర మేఘన, రమాదేవి, సుమిత్ర బాయి తదితరులు పాల్గొన్నారు.

హాజరైన బీఆర్ఎస్ శ్రేణులు

అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ టాప్

ఎన్నికల ఇన్‌చార్జి కోలేటి దామోదర్ గుప్తా

ఖైరతాబాద్, నవంబర్ 6: రాష్ట్రంలో తొమ్మిదిన్నర సంవత్సరాల్లో జరిగిన అభివృద్ధే సీఎం కేసీఆర్ గెలుపు అని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేష,న్ చైర్మన్, ఖైరతాబాద్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి కోలేటి దామోదర్ గుప్తా అన్నారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆధ్వర్యంలో సోమాజిగూడలోని జయ గార్డెన్స్‌లో జరిగిన ఖైరతాబాద్ డివిజన్ బూత్ స్థాయి ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీలు తెలంగాణను అభివృద్ధి చేస్తామని చెప్పడం మబ్బులను చూపి కడవలో నీళ్లు ఒలకబోసుకోమని చెబుతున్నట్టు ఉందన్నారు. సంక్షేమం, అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్‌గా దూసుకుపోతున్నదన్నారు. పుట్టిన బిడ్డకు కేసీఆర్ కిట్ నుంచి అంతియ యాత్రలో వైకుంఠధామం వరకు తెలంగాణలో కేసీఆర్ ముద్ర కనిపిస్తుందన్నారు. ఆసరా పింఛన్లు, రైతు బంధు, భీమా, దళిత బంధు, బస్తీ దవాఖానాలు, కార్పొరేట్ స్థాయిలో ఆధునిక వసతులతో కూడిన సర్కారు బడులు వంటి సంక్షేమ పథకాలతో సీఎం కేసీఆర్ ప్రతి ఇంటికి చేరువయ్యారన్నారు.

అతిథి అధ్యాపక పోస్టు భర్తీకి ఆహ్వానం

హిమాయత్‌నగర్, నవంబర్ 6: నారాయణగూడలోని బాబూజగ్జీవన్‌రామ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో 2023-24 సంవత్సరానికి అతిథి అధ్యాపక పోస్టు భర్తీకి అర్హులైన పోస్టు గ్రాడ్యుయేట్ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నది. ఖాళీగా ఉన్న గణితం పోస్టుకు మంగళవారం సాయంత్రం 5 గంటలలోపు తమ బయోడేటాలను కాలేజీ కార్యాలయంలో అందజేయాలన్నారు. 8వ తేదీ ఉదయం 11గంటలకు కాలేజీ ఆవరణలో ఇంటర్వ్యూకు ఆసక్తి గల అభ్యర్థులు హాజరుకావాలని కోరారు.